మీకు ఆస్థి ఉండి
తగినంత రుణ సదుపాయం
పొందలేక పోతున్నారా?
ఉచిత సలహాలకై
మమ్మల్ని సంప్రదించండి
6303988189

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్




RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 302 విశాఖపట్నం, 24 సెప్టెంబరు 2022 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## రాష్ట్రాల పర్యావరణ మంత్రుల జాతీయ సమావేశం



పర్యావరణ మంత్రుల జాతీయ సమావేశం గుజరాత్ లోని ఏక్ తా నగర్ లో ఏర్పాటవగా, ఆ కార్యక్రమాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు న వీడియో కాన్ఫరెన్సింగ్ మాధ్యమం ద్వారా ప్రారంభించారు.

సభికుల ను ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, అందరి ని ఏక్ తా నగర్ కు మరియు పర్యావరణ మంత్రుల జాతీయ సమావేశాని కి ఆహ్వానించారు. భారతదేశం రాబోయే 25 సంవత్సరాల కోసం కొత్త లక్ష్యాల ను నిర్దేశించుకొంటున్న తరుణంలో ఈ సమావేశం జరుగుతోంది అని ప్రధాన మంత్రి ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ సమావేశాని కి ఉన్న ప్రాధాన్యాన్ని గురించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, ఏక్ తా నగర్ యొక్క సమగ్ర అభివృద్ధి అనేది అడవులు, జల సంరక్షణ, పర్యటన రంగం, ఇంకా మన ఆదివాసి సోదరీమణులు మరియు మన ఆదివాసి సోదరుల విషయానికి వస్తే ఒక పర్యావరణ తీర్థయాత్ర స్థలాని కి ఒక ప్రముఖమైనటువంటి ఉదాహరణ గా ఉంది అన్నారు.

ఇంటర్ నేశనల్ సోలర్ అలయన్స్, కొయలిశన్ ఫార్ డిజాస్టర్ రిజిలియంట్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ లతో పాటు, లైఫ్ స్టయిల్ ఫార్ ఇన్ వైరన్ మెంట్ (-'లైఫ్') ఉద్యమాల ను గురించి ప్రధాన మంత్రి ఉదాహరణలు గా పేర్కొంటూ భారతదేశం నవీకరణ యోగ్య శక్తి రంగం లో పెద్ద పెద్ద అడుగుల ను వేయడం ఒక్కటే కాకుండా ప్రపంచం లో ఇతర దేశాల కు కూడా దారి ని చూపుతున్నది అని వ్యాఖ్యానించారు. "వర్తమాన కాలం లో 'న్యూ ఇండియా' అనేది ఒక కొత్త ఆలోచన విధానం తో, కొత్త మార్గం లో పయనిస్తోంది" అన్నారు. భారతదేశం శరవేగం గా అభివృద్ధి చెందుతున్న ఒక ఆర్థిక వ్యవస్థ అని, మరి అది తన జీవావరణాన్ని కూడా అదే పనిగా పటిష్టపరచుకుంటోందని చెప్పారు. "మన దేశం లో అడవుల విస్తీర్ణం పెరిగింది అంతేకాకుండా మాగాణినేలలు సైతం త్వరిత గతి న విస్తరిస్తున్నాయి" అని ఆయన అన్నారు.

భారతదేశం తాను ఇచ్చిన మాటల ను నిలబెట్టుకొంటున్న దాఖలాల ను చూసి ప్రపంచం భారతదేశం తో కలసి ముందుకు పోవడానికి వస్తోంది అని ప్రధాన మంత్రి అన్నారు. "గత కొన్నేళ్ళ లో గిర్ సింహాలు, పులులు, ఏనుగులు, ఖడ్గ మృగాలు మరియు చిరుతపులుల సంఖ్య వృద్ధి చెందింది. కొద్ది రోజుల కిందటే చీతా లు మధ్య ప్రదేశ్ లోకి అడుగిడడం సరికొత్త ఉత్సాహాన్ని తిరిగి తీసుకువచ్చింది" అని ప్రధాన మంత్రి అన్నారు.

నెట్ జీరో లక్ష్యాన్ని 2070వ సంవత్సరానికల్లా సాధించాలి అని సభికుల దృష్టి కి ప్రధాన మంత్రి తీసుకు వస్తూ, దేశం యొక్క దృష్టి గ్రీన్ గ్రోథ్ మరియు గ్రీన్ జాబ్స్ మీద కేంద్రీకృతం అయింది అన్నారు. ప్రకృతి తో సమతుల్యత ను కాపాడుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది అని ఆయన స్పష్టం చేశారు. ఈ లక్ష్యాల ను సాధించడం లో రాష్ట్రాల యొక్క పర్యావరణ శాఖ ల పాత్ర ను కూడా ఆయన నొక్కి చెప్పారు. "రాష్ట్రాల లో ఒక వృత్తాకార ఆర్థిక వ్యవస్థ ను వీలైనంత మేరకు ప్రోత్సహించాలి అని పర్యావరణ మంత్రులు అందరికీ నేను విజ్ఞప్తి చేస్తున్నాను" అని ప్రధాన మంత్రి అన్నారు. ఇది ఘన వ్యర్థాల నిర్వహణ సంబంధి ప్రచార ఉద్యమాన్ని చెప్పుకోదగినంతగా పటిష్ట పరచగలదు. అంతే కాకుండా, ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ యొక్క బంధనాల బారి నుండి మనకు విముక్తి ని ప్రసాదిస్తుంది అని కూడా నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

పర్యావరణ మంత్రిత్వ శాఖల భూమికలను గురించి ప్రధాన మంత్రి మరింత విస్తారంగా మాట్లాడుతూ, ఈ పాత్ర ను ఒక గిరి గీసిన పద్ధతి లో చూడకూడదన్నారు. పర్యావరణ శాఖ లు చాలా కాలంగా ఒక నియంత్రణదారు వలె నడుచుకొన్నాయి అనే వాస్తవం శోచనీయం అని ఆయన అన్నారు. అయితే, " పర్యావరణ మంత్రిత్వ శాఖ యొక్క భూమిక అనేది పర్యావరణం తాలూకు ఒక నియంత్రణదారు సంస్థ కంటె పర్యావరణాని కి ఒక ప్రమోటరు గా ఉండడం అనేది ముఖ్యం అని నేను అనుకొంటున్నాను" అని ఆయన అన్నారు. వెహికల్ స్క్రేపింగ్ పాలిసి, ఇథెనాల్ ను కలపడం వంటి బయో ఫ్యూయల్ సంబంధి చర్యలను అమలుపరుస్తూ ముందుకు సాగిపోవడం వంటివి అవలంబించవలసింది గా రాష్ట్రాల ను ఆయన కోరారు. ఈ విధమైన చర్యల ను ప్రోత్సహించడం లో రాష్ట్రాల మధ్య సమన్వయం తో పాటు ఆరోగ్యకరమైన స్పర్థ సైతం ఉండాలంటూ ఆయన సూచన లు చేశారు.

భూ గర్భ జలం సంబంధి అంశాల పై ప్రధాన మంత్రి మాట్లాడుతూ, ఒకప్పుడు సమృద్ధి గా జలం ఉన్నటువంటి రాష్ట్రాలు (మిగతా 2లో)

## 'వికేంద్రీకరణ' పై 25న విశాఖలో రౌండ్ టేబుల్ సమావేశం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అధికార వికేంద్రీకరణపై ఈనెల 25వ తేదీన స్థానిక బీచ్ రోడ్ లోని గాదిరాజు ఫంక్షన్ హాల్లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, విశాఖ జిల్లా వైసీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ తెలియజేశారు. మద్దిలపాలెం పార్టీ కార్యాలయంలో శుక్రవారం సంయుక్తంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అమర్నాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలని, ప్రజలందరికీ మంచి చేయాలన్న సదుద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికార వికేంద్రీకరణకు సంకల్పించారని చెప్పారు. వికేంద్రీకరణ ను వ్యతిరేకిస్తున్న చంద్రబాబు నాయుడు ప్రొడ్యూసర్, డైరెక్టర్ తానే అయి నడిపిస్తున్న పాదయాత్ర, ప్రాంతాల మధ్య విభేదాలు రగిలించే విధంగా ఉన్నాయని అన్నారు. ఈ పరిస్థితుల్లో వికేంద్రీకరణ ద్వారా రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి చెందుతుందో వివరించేందుకు ఈ రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలియజేశారు. ఈ సమావేశానికి ఉత్తరాంధ్రకు చెందిన అన్ని వర్గాల పెద్దలను, ప్రాంత అభివృద్ధి కోసం ఆలోచన చేస్తున్న వారిని, అన్ని వర్గాలవారిని ఈ సమావేశానికి ఈ వేదిక ద్వారా ఆహ్వానిస్తున్నామని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు. ఈ ప్రాంత ప్రజల మనోభావాలు రాష్ట్ర ప్రజలకు తెలియజేయడానికి ఏర్పాటుచేసిన సమావేశమే ఇది అని వివరించారు.

చంద్రబాబు నాయుడు రాజకీయ ఎజెండాతోటే పాదయాత్రకు అమరావతి ప్రాంత ప్రజలను ఉసిగొల్పారని, ఇప్పటికైనా ఆ యాత్రను విరమించుకోవడం మంచిదని అమర్నాథ్ హితవు పలికారు. రాష్ట్రంలోనే అత్యధిక జనాభా కలిగిన ప్రాంతం, దేశంలోనే ప్రాధాన్యత సంతరించుకున్న ప్రాంతం, మౌలిక సదుపాయాలు మెండుగా ఉన్న ప్రాంతం, అన్ని రకాల రవాణా మార్గాలు సమృద్ధిగా ఉన్న ప్రాంతం విశాఖపట్నం అని, అందువలన ఈ ప్రాంతాన్ని పరిపాలన రాజధానిగా చేయడమే సమంజసమని అమర్నాథ్ తెలియజేశారు. రౌండ్ టేబుల్ సమావేశం ద్వారా ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలు తెలుసుకుని పాదయాత్రపై వారు మనసు మార్చుకుంటారన్న అభిప్రాయాన్ని అమర్నాథ్ వ్యక్తం చేశారు.

యాత్రకు కవచంగా (మిగతా 2లో)

## విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో ద్వైపాక్షిక భద్రతా సమీక్షా సమావేశం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ ఉక్కు కర్మాగారం మేనేజిమెంట్ డెవలప్‌మెంట్ సెంటర్ నాగార్జున హాల్‌లో శుక్రవారం ద్వైపాక్షిక భద్రతా సమీక్షా సమావేశం జరిగింది.

మైన్స్‌లో కాంట్రాక్టు వర్క్‌మెన్‌తో సహా ఉద్యోగుల భద్రత & ఆరోగ్యాన్ని సమీక్షించడం మరియు అన్ని గనుల వద్ద మెరుగైన సురక్షితమైన & ఆరోగ్యకరమైన పని వాతావరణాన్ని సృష్టించడం ఈ సమావేశం యొక్క ప్రధాన అంశం.

కోవిడ్ మరియు బొగ్గు సంక్షోభం వంటి అనేక సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ 2021-22లో ఆర్ఐఎన్ఎల్ అత్యుత్తమ ఉత్పత్తిని సాధించిందని ఆర్ఐఎన్ఎల్ డైరెక్టర్ (ఆపరేషన్స్) & మరియు మైన్స్ నామినేటెడ్ యజమాని శ్రీ ఎకె సక్సేనా తన ప్రారంభ ప్రసంగంలో తెలిపారు మరియు ఆర్ఐఎన్ఎల్ సింటర్ తయారీ ప్రక్రియలో ఐరన్ ఓర్ ఫైన్‌ల స్థానంలో ఐరన్ ఓర్ స్లయిమే ను ఉపయోగించిన మొట్టమొదటి స్టీల్ ప్లాంట్ విశాఖ ఉక్కు కర్మాగారం అని సాక్సన్ చెప్పారు . ఆర్ఐఎన్ఎల్ జగ్గయ్యపేట లైమ్ స్టోన్ మైన్స్ %ు% గర్భం మాంగనీస్ గనులలో ఉత్పత్తిని ప్లాంట్ అవసరాలకు అనుగుణంగా నిర్వహిస్తున్నామని, అలాగే ఆర్ఐఎన్ఎల్‌కు చెందిన మాధారం డోలమైట్ గనుల నుండి ఉత్పత్తిని స్థిరీకరించి, ఉత్పత్తిని పెంచే ప్రక్రియలో ఆర్ఐఎన్ఎల్ ఉందని తెలియజేసారు. ప్లాంట్ మరియు గనుల వద్ద భద్రతకు ఉక్కు యాజమాన్యం ప్రాధాన్యత ఇస్తోందని , శ్రీ సక్సేనా జోడించారు. సక్సేనా మాట్లాడుతూ పైన పేర్కొన్న అన్ని ఆర్ఐఎన్ఎల్ గనులు వివిధ రంగాలలో ప్రతిష్టాత్మకమైన అవార్డులను గెలుచుకున్నాయని కరతాళ ధ్వనుల మధ్య ప్రకటించారు.

ఆర్ఐఎన్ఎల్ గనుల పనితీరును మెరుగుపరచడానికి ఆర్ఐఎన్ఎల్‌ని దోహదపడే ముఖ్యమైన సూచనలు మరియు నిర్దేశం ఇచ్చినందుకు హైదరాబాద్ రీజియన్-1లోని మైన్స్ సేఫ్టీ డైరెక్టర్ శ్యామ్ మిశ్రాకు సక్సేనా కృతజ్ఞతలు తెలిపారు

ఆర్ఐఎన్ఎల్ కలెక్టివ్‌ని ఉద్దేశించి హైదరాబాద్ రీజియన్-1లోని గనుల భద్రత డైరెక్టర్ శ్రీ శ్యామ్ మిశ్రా మాట్లాడుతూ , , ఆర్ఐఎన్ఎల్ గత ఆర్థిక సంవత్సరంలో గణనీయమైన పనితీరును కనబరిచింది మరియు ఆర్ఐఎన్ఎల్ యొక్క కఠినమైన భద్రతా విధానాలకు కట్టుబడి ఉండటం మరియు దాని ఉద్యోగుల నిబద్ధత అటువంటి గణనీయమైన పనితీరును సాధించడంలో సహాయపడిందని ఆయన అన్నారు. ప్లాంట్ మరియు గనుల వద్ద పర్యావరణం మరియు భద్రత పట్ల ఆర్ఐఎన్ఎల్ యాజమాన్యం శ్రద్ధ చూపుతున్నందుకు ఆయన ప్రశంసించారు.

ఆర్ఐఎన్ఎల్ యొక్క క్యాప్టివ్ మైన్స్, ఆర్ఐఎన్ఎల్ మైన్స్‌లో భద్రత & శిక్షణ, సంక్షేమ సౌకర్యాలు మరియు కార్యకలాపాలు, సిఎస్ఆర్ కార్యక్రమాలు మరియు ఆర్ఐఎన్ఎల్ గనుల పరిధీయ గ్రామాలలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రజలకు సహాయం చేయడానికి ఆర్ఐఎన్ఎల్ యొక్క కార్యక్రమాల గురించి (మిగతా 2లో)

## ప్రతి శుక్రవారం "డ్రై డే"



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రతి శుక్రవారం "డ్రై డే" పాటించాలని జివిఎంసి కమిషనర్ పి. రాజాబాబు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 5వ జోన్, 56వ వార్డు పరిధిలోని రాజీవ్ నగర్, చాకలి గెడ్డ, ముత్యమాంబ కోలనీ తదితర ప్రాంతాలలో వార్డు కార్పొరేటర్ శరగడం రాజశేఖర్ తో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని దోమలు వృద్ధి చెందకుండా ఉండేందుకు ప్రతి శుక్రవారం "డ్రై డే" పాటించాలని దోమలు ఎక్కువగా మంచినీటిలోనే వృద్ధి చెందుతాయని, త్రాగు నీరు 3 రోజుల కంటే ఎక్కువ రోజులు నిల్వ ఉంచరాదని, పరిసరాలు పొడిగా ఉంచుకోవాలని, ఫ్రిడ్జ్ వెనుక భాగం, పూల కుండీలు, నీటి తొట్టెలలో నీరు నిల్వ లేకుండా చూడాలని, పరిసరాలు పరిశుభ్రత పాటించి కొబ్బరి బొండాలు, ఖాళీ సీసాలు లేకుండా చూడాలని తదుపరి మలేరియ సిబ్బంది ఏర్పాటు చేసిన సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సులో పాల్గొన్నారు.

వర్షాలు వచ్చినప్పుడు పూడికల వలన గెడ్డ పొంగి ఇళ్ళ లోనికి నీరు వస్తుందని, గెడ్డకు రక్షణ గోడ నిర్మించాలని, ఇక్కడ తాత్కాలికంగా నివాసం ఉంటున్న మాకు వర్షాల వలన దోమలు, పాములు, పురుగులు, పందుల బెడద అధికంగా ఉండదని రాజీవ్ నగర్ వాసులందరూ సరైన మార్గం లేదని, కళ్యాణ మండపం ఏర్పాటు చేయాలని, స్థానిక ప్రజలు కమిషనర్ దృష్టికి తీసుకురాగా కమిషనర్ స్పందిస్తూ గెడ్డలలోని వ్యర్థాలు యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని, గెడ్డకు రక్షణ గోడ నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలని, దోమలు వృద్ధి చెందకుండా ఫాగింగ్, స్ప్రేయింగ్ చేయించాలని, పందుల నిర్మూలనకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ప్రధాన రహదారి పోర్టు ట్రస్ట్ కు సంబంధించినది కావున పోర్టు వారితో మాటలాడేందుకు ఏర్పాట్లు చేయాలని జోనల్ కమిషనర్ ను ఆదేశించారు. మిగిలిన సమస్యలను అంచలంచెలుగా పరిష్కరిస్తామని ప్రజలకు తెలిపారు.

అనంతరం రాజీవ నగర్ "టిడ్కో" హౌసింగ్ ను పరిశీలించి రాజీవ్ నగర్లో నిర్మించిన 144 ఇళ్ళలో 116 ను ఇల్లు లబ్దిదరుని పేరిట రిజిస్ట్రేషన్ చేయించారని, మిగిలిన 28 మంది లబ్దిదారులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని, ముత్యమాంబ కోలనీలో 192 "టిడ్కో" ఇళ్ళను పరిశీలించారు. రిజిస్ట్రేషన్ పూర్తైన లబ్దిదారులకు ఎలక్ట్రికల్ మీటర్లు (మిగతా 2లో)

## హర్యానాలో బుల్డోజర్లతో గ్యాంగ్‌స్టర్ భవనం కూల్చివేత



ఛండీగఢ్: హర్యానాలోని మనోహర్ లాల్ ఖట్టర్ ప్రభుత్వం కూడా ఇప్పుడు ఉత్తరప్రదేశ్‌లోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వ బాటలో నడుస్తోంది. గురుగ్రామ్‌లోని బర్‌గుర్‌జార్ గ్రామంలో పేరుమోసిన గ్యాంగ్‌స్టర్ సుబే గుర్జార్ వ్యవసాయ భూమిలో అక్రమంగా నిర్మించిన మూడు అంతస్తుల భవనాన్ని మనేసర్ మున్సిపల్ కార్పొరేషన్ శుక్రవారం బుల్డోజర్లు కూల్చివేసింది.

ఈ సందర్భంగా గ్రామంలో భారీగా పోలీసులు మోహరించారు. మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది గురువారం కూడా పోలీసు బలగాలతో గ్రామానికి చేరుకున్నారు.రెండు జేసీబీలతో గ్యాంగ్‌స్టర్ ఇంటి గోడ పగులగొట్టడం మొదలుపెట్టారు. కూల్చివేత కొనసాగుతుండగా, అప్పుడే భారీ వర్షం ప్రారంభమైంది. సుమారు పావుగంట వేచి చూసినా వర్షం ఆగకపోవడంతో పనులు తాత్కాలికంగా నిలిపివేశారు.

మనేసర్ మునిసిపల్ కార్పొరేషన్ డిటిపి సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. బర్ఫ్‌గుర్జర్ గ్రామంలోని మూడు వేల చదరపు గజాల వ్యవసాయ భూమిలో రాష్ట్ర గుర్జర్ అనుమతి లేకుండా ఇంటిని (మిగతా 2లో)

## జనవరి నుంచి వైఎస్సార్ పెన్షన్ రూ. 2,750



టీడీపీ అధినేత చంద్రబాబు ఇలాకాలో సీఎం జగన్ కీలక ప్రకటన చేసారు. ప్రస్తుతం అందిస్తున్న వైఎస్సార్ పెన్షన్ కానుకను రూ 2,500 నుంచి రూ 2,750కి పెంచుతున్నట్లుగా ప్రకటించారు. వచ్చే జనవరి నుంచి ఇది అమలవుతుందని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మూడు వేలకు పెంచే క్రమంలో ఇచ్చిన మాట ప్రకారం పెంచుతున్నామని చెప్పుకొచ్చారు. కుప్పంలో ముఖ్యమంత్రి మూడో విడత వైఎస్సార్ చేయూత నిధులు విడుదల చేసారు. కుప్పం ఎమ్మెల్యే అంటూ చంద్రబాబు పైన సీఎం జగన్ ఫైర్ అయ్యారు. కీలక వ్యాఖ్యలు చేసారు.

33 సంవత్సరాలు కుప్పం ఎమ్మెల్యేగా పని చేసిన చంద్రబాబు కుప్పం నుంచి తాను కావాల్సింది తీసుకున్నారు, ప్రజలకు ఏం కావాలో ఆలోచన చేయలేదని ధ్వజమెత్తారు. కుప్పం ప్రజలకు మంచి చేయాలనే తాపత్రయం ఆయనకు లేవంటూ వ్యాఖ్యానించారు. 14 ఏళ్లు సీఎంగా ఉంటూ కుప్పంలో కరువుకు పరిష్కారం చూపించలేదని ఆరోపించారు. కేంద్రంలో రాష్ట్రపతులను మార్చాను.. ప్రధానులను నియమించాను.. చక్రం తిప్పానని చెప్పే చంద్రబాబు తన నియోజకవర్గంలో పంపులు తిప్పితే నీళ్లు తీసుకురాలేకపోయారంటూ ఫైర్ అయ్యారు. ప్రతీ ఎన్నికల్లో దొంగ ఓట్లు వేయించుకోవటంలో అనుభవం గురించి కథలు కథలుగా చెప్పుకుంటారు. వెన్నుపోటు - దొంగ ఓటుకు కేరాఫ్ అడ్రస్ గా చంద్రబాబు నిలిచారంటూ ఫైర్ అయ్యారు. కుప్పం ప్రజలు ఒక్కసారి నిర్ణయించుకుంటే ఎలా ఉంటుందో 2019 (మిగతా 2లో)

**పార్ట్‌టైమ్ ఉద్యోగులు కావలెను**

ఒక తెలుగు దినపత్రికకు, హిందీ మాస పత్రికకు సంపాదకీయ విభాగంలో ప్రతిదినం నాలుగు గంటల సమయం పని చేయుటకు విడివిడిగా తెలుగు భాషపైన, హిందీభాషపైన తగినంత పరిజ్ఞానం, వ్రాయగల శక్తి, మాట్లాడగలిగిన నైపుణ్యం కలిగి, కేవలం ప్రైవేటు విద్యాసంస్థలలో పనిచేసి పదవీ విరమణ చేసిన వ్యక్తుల నుండి వాట్సాప్ ద్వారా దరఖాస్తులు కోరబడుచున్నవి.

విశాఖ నగరంలోని మద్దిలపాలెం కార్యాలయంలో ఉదయం 10 నుండి 2 గంటల వరకు గాని లేదా 2 గం. నుండి సా. 6 గంటల వరకు పని చేయవలసి ఉంటుంది. ఆదివారం సెలవు. తెలుగు లేదా హిందీ రచనా వ్యాసంగంలో అభిరుచి, అనుభవం కలిగినవారు, సమాజంపట్ల అవగాహన కలిగినవారు, తెలివితేటలతో కష్టించి పనిచేయగలిగే తత్వం, అంకితభావం గల అభ్యర్థులు మాత్రమే ఇంటర్వ్యూకు ఆహ్వానించబడుదురు.

ఫోన్‌ద్వారా వివరములు కోరడం అనర్హం. అభ్యర్థులు తమ అనుభవం, ఆసక్తి, నైపుణ్యం, ఆశిస్తున్న వేతనం, ఉద్యోగం యొక్క అవసరం వంటి వివరాలను తెలియబరుస్తూ వాట్సాప్ ద్వారా 30 సెప్టెంబరు 2022లోగా దరఖాస్తును 8331949347 నెంబరుకు పంపవచ్చును.

## గురువు స్థానం... గ్రేట్!

ఒకప్పుడు హెడ్ మాస్టర్లకి రాజులు ఇచ్చిన గౌరవం ఇలా ఉండేది...

ఇంగ్లాండ్ కి రాజైన రెండవ చార్లెస్ కొడుకు రాజధానికి కాస్త దూరంలో ఉన్న పాఠశాలలో చదువుతున్నాడు. ఆ పాఠశాల హెడ్మాస్టర్ పేరు బస్బీ.

ఒక రోజు ఆయనకి రాజుగారినుండి ఒక ఉత్తరం వచ్చింది.

తన కుమారుడు ఎలా చదువుతున్నాడో తనిఖీ చేయడానికి ఒకసారి పాఠశాలని సందర్శిస్తానని ఆ ఉత్తరం సారాంశం.

హెడ్ మాస్టర్ తిరుగు టపాలో రాజు గారిని రావద్దని జవాబు రాశారు.

సర్వంసహా రాజ్యాధికారి, తన రాజ్యంలోని పాఠశాలని చూడాలని కోరుతూ ఉత్తరం రాస్తే (పైగా అది ప్రభుత్వ పాఠశాల) రావద్దనేంత దమ్ముందా ? హెడ్మాస్టారుకి ?

ఆ దమ్ము ఉన్నవాడు కాబట్టే అలా రాసాడు. కారణం కూడా చెప్పాడు...

"మా ప్రభువు అయిన మీరు, వస్తే గౌరవ సూచకంగా నా తలపై ఉన్న టోపీని తీయాలి. ఇప్పటివరకు నా దగ్గర చదువుకుంటున్న విద్యార్థులు నాకన్నా అధికుడు లేడని భావిస్తున్నారు. నాకన్నా పై అధికారి ఒకడు ఉన్నాడని, ఆయన వద్ద నేను ఒదిగి ఒదిగి ఉంటానని గుర్తించిన క్షణం, వారికి నాపై గౌరవ భావం తగ్గుతుంది... క్రమశిక్షణలో మార్పు వస్తుంది. దాని ఫలితం విద్యాభ్యాసం పై పడుతుంది., ఇది మీరు అర్థం చేసుకోగలరని ప్రార్థిస్తున్నాను. ఒకవేళ మీ రాక తప్పనిసరి అయితే నేను రాజీనామా చేయవలసి ఉంటుంది."

హెడ్మాస్టరుగారి ఉద్దేశ్యాన్ని అర్థం చేసుకొని, ఆయన "తన సమక్షంలో రాచరిక మర్యాదలు పాటించనక్కరలేదని, తానే టోపీ తీసి హెడ్మాస్టారుని గౌరవిస్తానని" జవాబిచ్చాడు రాజు.

అలాగే చేసాడు కూడా... గ్రేట్... కింగ్!

ఇలాంటి ఉదాహరణల నుంచి నేటి పాలకులు ఎంతో కొంత నేర్చుకోవాల్సి ఉంది. హెడ్మాస్టర్ లని ఏకవచన సంబోధనతో పిలిచే అధికార/అనధికారులకు ఇలాంటి విషయాలు కనీసం కొద్దిగా అన్నా... అర్థం అవుతాయా?

ఎక్కడేతే... విద్య ను గౌరవిస్తారో... అక్కడ సిరిసంపదలు ఉంటాయి..!

ఎక్కడైతే... గురువులు పూజింపబడతారో... అక్కడ ఉన్నత విద్యా ప్రమాణాలు పరిఢవిల్లి - దేశం సుభిక్షంగా ఉంటుంది!

## అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్యాకేజి ,పునరావాసం కల్పించాలి



పాడేరు (చింతూరు), (విశాఖ సమాచారమ్): ప్రజా సమస్యల పై రాష్ట్రంలోని అధికార పార్టీని నిల దీసేందుకే ప్రజా పోరు యాత్ర చేపట్టినట్టు అల్లూరి సీతారామరాజు జిల్లా జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లా ప్రసాద్ ,ఎటపాక మండల అధ్య క్షుడు మోదుగు పెరమయ్య అన్నారు. ప్రజా పోరు యాత్రలో భాగంగా శుక్రవారం ఎటపాక మండ లంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో మురుమురు నుండి నందిగామ , గౌరీదేవిపేట, గన్నవరం, కిష్టవరం, తోటపల్లి ,నెల్లిపాక, చోడవరం, వెంకట రెడ్డి పేట వరకు పాదయాత్రగా ర్యాలీ చేపట్టారు .ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య, రాష్ట్ర నాయకులు నోముల రామారావు,తుర్రం అశోక్, కుర్సం సుబ్బారావు ,నోముల సత్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా బొల్లా ప్రసాద్ ,మోదుగు పెరమయ్య మాట్లాడారు. ఏపీలో కుటుంబ పార్టీల దోపిడీని ప్రజలకు తెలియజేస్తామన్నారు.

సీఎం జగన్ ఇచ్చిన వాగ్దానాలు, నిలబెట్టుకొని హామీలు అన్నిటిని ప్రజల వద్ద ఎత్తిచూపుతామని అన్నారు.పోలవరం నిర్వాసితుల సమస్యలు ను ప్రభుత్వం గాలికివదిలేసింది.గోదావరి వరదల కారణంగా నిర్వాసితులు సర్వం కోల్పోయారు.41 కంటూర్ లెవెల్ కాకుండా నాలుగు మండలాల ప్రతీ ఒక్క నిర్వాసితుడి కి ప్యాకేజి, పునరావాసం కల్పించాలి.ఈ కార్యక్రమంలో పేరాల రాజు, చింతా దుర్గయ్య, కొరకాసుల రామకృష్ణ, గంధం జయమ్మ, మోదుగు చిరంజీవి,ఇసంపల్లి రాంబాబు రమేష్, చందు, కృష్ణ, నాగరాజు, కన్నయ్య, రాము పాల్గొన్నారు


పంచాంగం

శనివారం 24-9-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్ష రుతువు
భాద్రపద మాసం

తిథి : బ. చతుర్దశి రా. 03.11
నక్షత్రం : పుబ్బ తె. 05.07
వర్జ్యం : మ. 12.15 ల 01.56 వ





సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నై నగరంలో ఉన్నారు.

సెల్ : 9440537607


## దేవాపురం నుండి 12 వ మైలు వరకు రహదారి వెంటనే పూర్తి చెయ్యాలి



పాడేరు, (విశాఖ సమాచారమ్): పాడేరు మండలం దేవాపురం కందులపాలెం లో బీజేపీ ప్రజా పోరు యాత్ర లో యాత్ర లో బాగంగా పాడేరు మండలం లో పులభంధ ,కక్కి, కందులపాలెం ,దేవాపురం వరకు 5వరోజు సాగింది ఈ గ్రామాల్లో ప్రజాలనుండి రహదారి నిర్మాణం ప్రభుత్వం మారిన తమకు రహదారి వెయ్యలేదు అని వాపోయారు ,ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన రహదారి బోర్డులకే పరిమితము అయ్యాయని రాజకీయ నాయకులు తమకు అన్యాయం చేస్తున్నారని దేవాపురం గ్రామంలో ప్రజలు అన్నారు తమకు వెంటనే దేవాపురం నుండి 12వ మైలు వరకు రహదారి పనులు చరపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా జోనల్ ఇంచార్జి కురుసా రాజారావు, ఎస్సి మోర్చా కోనసీమ జోనల్ ఇంచార్జి రవికుమార్ పెనుమాక, కేంద్ర కాఫీ బోర్డు వాణిజ్య విభాగం సభ్యులు జైతే ప్రభాకర్, యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎమ్ గోపాల పాత్రుడు, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాకర చిన్నయ్య,, జికె వీధి మండల ప్రధాన కార్యదర్శి అచ్యుథ్ ,తదితరులు పాల్గొన్నారు

# (మొదటి పేజీ తరువాయిలు)

## రాష్ట్రాల పర్యావరణ మంత్రుల జాతీయ సమావేశం

ఇటీవల నీటి ఎద్దడి ని కూడా ఎదుర్కొంటున్నాయి అన్నారు. రసాయనిక పదార్థాల కు తావు ఉండనటువంటి ప్రాకృతిక వ్యవసాయం, అమృత్ సరోవరాలు మరయు జల సంబంధి భద్రత వంటి సవాళ్ళు మరియు చర్యలు అనేవి ఆయా విభాగాల కు మాత్రమే పరిమితం అయినటువంటివి కాదు అని ఆయన వ్యాఖ్యానించారు. ఆయా విభాగాల కు తోడు పర్యావరణ విభాగం కూడా వీటిని అంతే ప్రముఖమైన సవాళు ళ గా ఎంచాలి అని ఆయన స్పష్టం చేశారు. "పర్యావరణ మంత్రిత్వ శాఖ లు ఒక ప్రాతినిధ్య తరహా మరియు ఏకీకృత వైఖరి తో పని చేయడం కీలకం. మంత్రిత్వ శాఖ ల దృష్టి కోణం లో ఎప్పుడైతే మార్పు వస్తుందో, దాని నుండి ప్రకృతి కూడా ప్రయోజనాన్ని తప్పక పొందుతుంది అని నాకు అనిపిస్తున్నది" అని ప్రధాన మంత్రి అన్నారు.

ఈ కార్యం ఒక్క సమాచార విభాగానికో, లేదా విద్య విభాగానికో పరిమితం కాదు అని ప్రధాన మంత్రి చెప్తూ, పర్యావరణాన్ని పరిరక్షించే విషయం లో సార్వజనిక చైతన్యం మరొక ముఖ్యమైన అంశం అని పేర్కొన్నారు. "దేశం లో అమలు చేసిన జాతీయ విద్య విధానం లో అనుభవం ఆధారం గా జ్ఞానార్జన కు పెద్ద పీట వేయడం మీకు అందరి కి ఎరుకే" అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. ఈ ప్రచార ఉద్యమాని కి పర్యావరణ మంత్రిత్వ శాఖ నాయకత్వం వహించాలి అని ఆయన వ్యాఖ్యానించారు. ఇది జీవవైవిధ్యం తాలూకు చైతన్యాన్ని బాలల్లో కలగజేయడంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించాలి అనే బీజాల ను అంకురింపచేస్తుంది. "మన కోస్తా తీర ప్రాంతాల లో ఉండే బాలలు సముద్ర సంబంధి జీవావరణ వ్యవస్థ ను ఏ విధం గా కాపాడుకోవాలి అనే అంశాల ను నేర్చుకోవాలి. మనం మన బాలల ను మరియు భావి తరాల ను పర్యావరణం పట్ల సున్నితత్వం కలిగిన వారు గా తీర్చిదిద్దవలసిన అవసరం ఉంది" అని ప్రధాన మంత్రి అన్నారు. మన రాష్ట్రాల లో విశ్వవిద్యాలయాలు, ప్రయోగశాలలు 'జయ్ అనుసంధాన్' మంత్రాన్ని అనుసరిస్తూ పర్యావరణ పరిరక్షణ తో ముడిపడిన నూతన ఆవిష్కరణల కు అగ్ర ప్రాథమ్యాన్ని కట్టబెట్టాలి అని ఆయన అన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడం లో సాంకేతిక విజ్ఞానాన్ని అక్కున చేర్చుకోవాలి అని కూడా ప్రధాన మంత్రి నొక్కి చెప్పారు. "అడవుల లో నెలకొని ఉండే స్థితుల పై అధ్యయనం, పరిశోధన లు కూడా సమాన ప్రాధాన్యం కలిగివున్నవే" అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు.

పశ్చిమ దేశాల లో అడవుల లో మంటలు చెలరేగుతున్న దామాషా ఆందోళనకరం గా ఉంది అని ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, కార్చిచ్చు కారణం గా ప్రపంచం లో వెలువడుతున్న ఉద్గారాల లో భారతదేశం యొక్క వాటా ఏమంత పెద్దది కాకపోయినప్పటికీ మనం అన్ని కాలాల్లో అప్రమత్తం గా ఉండక తప్పదు అన్నారు. ప్రతి రాష్ట్రం లోను అరణ్యాల లో చెలరేగే మంటల ను ఆర్పివేసేటటువంటి యంత్రాంగం సాంకేతిక విజ్ఞాన ఆధారితమైంది గా, పటిష్టమైంది గా రూపొందాలి అని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. అలాగే మన ఫారెస్ట్ గార్డుల కు శిక్షణ ను ఇప్పించాలిబీ మరీ ముఖ్యం గా, అడవుల లో మంట లు చెలరేగినప్పుడు వాటిని ఆర్పే విషయం లో ప్రత్యేకమైన శ్రద్ధ ను తీసుకోవాలి అని కూడా శ్రీ నరేంద్ర మోదీ అన్నారు.

పర్యావరణ పరమైన ఆమోదాన్ని పొందడం లో ఉన్న జటిలతల ను గురించి ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, ఆధునిక మౌలిక సదుపాయాల అభివృద్ధి, అలాగే దేశ ప్రజల జీవన ప్రమాణాల ను మెరుగు పరచడం లో ప్రయాసల కు అడ్డంకులు ఎదురవుతున్నాయి అన్నారు. పండిత్ జవాహర్ లాల్ నెహ్ రూ గారు 1961వ సంవత్సరం లో ఆరంభించిన సర్ దార్ సరోవర్ ఆనకట్ట ను గురించి ఒక ఉదాహరణ గా ప్రధాన మంత్రి ప్రస్తావించారు. పర్యావరణం పేరిట సాగించిన గూడుపుఠాణీ ల కారణం గా ఈ డ్యామ్ నిర్మాణం పూర్తి కావడానికి దశాబ్దాలు పట్టింది అని ఆయన అన్నారు. వేరు వేరు భారతదేశం యొక్క అభివృద్ధి ని ఆటంక పరచడం లో ప్రపంచ సంస్థల వద్ద నుండి మరియు ఫౌండేశన్ ల వద్ద నుండి కోట్ల కొద్దీ రూపాయలు నిధులు గా తీసుకొంటూ అర్బన్ నక్సల్స్ పోషించిన పాత్ర ను కూడా ప్రధాన మంత్రి ఆనవాలు పట్టారు. ఆనకట్ట యొక్క ఎత్తు ను పెంచడానికి రుణం ఇచ్చేందుకు ప్రపంచ బ్యాంకు తిరస్కరించడం లో ఆ కోవ కు చెందిన వ్యక్తుల కుట్ర లు ఉన్న సంగతి ని కూడా ప్రధాన మంత్రి ప్రస్తావించారు. ఈ గూడుపుఠాణీల ను వమ్ము చేయడానికి కొంత కాలం పట్టింది. అయితే, గుజరాత్ ప్రజానీకానిదే పైచేయి అయింది. ఈ డ్యాము ను పర్యావరణాని కి ఒక బెదరింపు అని అభివర్ణించడం జరుగుతోంది, మరి ప్రస్తుతం ఇదే డ్యాము పర్యావరణాన్ని కాపాడుతూ ఉన్నది గా పేరు ను తెచ్చుకొన్నది అని ప్రధాన మంత్రి అన్నారు. ప్రతి ఒక్కరు వారి వారి రాష్ట్రాల లో ఈ తరహా అర్బన్ నక్సల్స్ సమూహాల వల లో చిక్కుకోకుండా జాగ్రత్త గా ఉండాలి అని ప్రధాన మంత్రి కోరారు. రాష్ట్రాల లో పర్యావరణ పరమైన ఆమోదం కోసం 6,000 కు పైగా ప్రతిపాదన లు, అలాగే ఫారెస్ట్ క్లియరెన్సు ల కోసం 6,500 దరఖాస్తులు ఎదురుచూస్తున్నాయి అని ప్రధాన మంత్రి పునరుద్ఘాటించారు. "ప్రతి ఒక్క సముచితమైన ప్రతిపాదన ను త్వరలోనే ఆమోదించడానికి రాష్ట్రాలు ప్రయత్నించాలి. ఈ విధమైన అనిశ్చిత స్థితి కారణం గా, వేల కొద్దీ కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టుల పనులు నిలచిపోయి ఉన్న సంగతి ని మీరు ఊహించవచ్చును" అని ఆయన అన్నారు. పెండింగు పనుల భారం తగ్గి, క్లియరెన్సు లు త్వరితగతి న లభించడానికి పని పరిస్థితుల లో ఒక మార్పు ను తీసుకు రావలసిన అవసరం ఉంది అని కూడా ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. పర్యావరణ పరమైన అనుమతి ని ఇవ్వడం లో మనం ఆ ప్రాంత ప్రజల అభివృద్ధి కి ప్రాధాన్యాన్ని, అలాగే నియమాల పాలన కు కూడా పూచీ పడాలి అని ఆయన అన్నారు. "ఇది ఇటు ఆర్థిక వ్యవస్థ కు, అటు జీవావరణానికి కూడా గెలుపు ను అందించే స్థితి అవుతుంది" అని ఆయన అన్నారు. "పర్యావరణం పేరు ను అనవసరం గా లేవనెత్తడం ద్వారా 'ఈజ్ ఆఫ్ లివింగ్ మరియు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' ల మార్గం లో ఎటువంటి అడ్డంకి ని ఎదురుకానీయ కూడదు అనేదే మన ప్రయత్నం కావాలి. పర్యావరణ పరమైన క్లియరెన్సు అనేది ఎంత తొందరగా దక్కితే అభివృద్ధి అంత త్వరగా చోటు చేసుకొంటుంది అనే విషయాన్ని మనం జ్ఞాపకం పెట్టుకోవాలి" అని ప్రధాన మంత్రి అన్నారు.

కొద్ది రోజుల క్రితం దేశ ప్రజల కు సమర్పణం చేసినటువంటి దిల్లీ లోని ప్రగతి మైదాన్ సొరంగ మార్గాన్ని ఒక ఉదాహరణ గా ప్రధాన మంత్రి ప్రస్తావించారు. "ఈ సొరంగ మార్గం కారణం గా, దిల్లీ ప్రజల కు రహదారి మధ్య లో నిలబడిపోయే అవస్థ తగ్గింది. ప్రతి సంవత్సరం 55 లక్షల కు పైగా లీటర్ ల ఇంధనాన్ని ఆదా చేయడం లో కూడా ప్రగతి మైదాన్ టనల్ సహాయకారి కాగలదు" అని ఆయన అన్నారు. ఇది ఏటా సుమారు 13 వేల టన్నుల కర్బన ఉద్గారాల ను తగ్గిస్తుంది. అంటే ఇది 6 లక్షల పైచిలుకు వృక్షాల తో సమానం అని నిపుణులు చెబుతున్న మాట లు. "అవి ఫ్లయ్ ఓవర్ లు కావచ్చు, రహదారులు కావచ్చు, ఎక్స్ ప్రెస్ వే లు కావచ్చు లేదా రైల్ వే పథకాలు కావచ్చు, వాటి యొక్క నిర్మాణం కర్బన ఉద్గారాల ను తగ్గించడం లో దోహదం చేస్తుంది. క్లియరెన్సు ను ఇచ్చే వేళ లో, ఈ కోణాన్ని మనం చిన్నచూపు చూడకూడదు" అని నరేంద్ర మోదీ అన్నారు.

పర్యావరణాని కి సంబంధించిన అన్ని విధాలైన క్లియరెన్సుల కు ఒక సింగిల్ విండో పద్ధతి అయినటువంటి 'పరివేశ్' పోర్టల్ ను ఉపయోగించుకోవడం గురించి ప్రధాన మంత్రి నొక్కిచెప్తూ, ఆమోదాల ను పొందడం లో రద్దీ ని తగ్గించడం లో ఆ పోర్టల్ యొక్క పారదర్శకత్వం మరియు ప్రభావశీలత ను గురించి వివరించారు. "8 సంవత్సరాల కిందట, పర్యావరణ సంబంధి క్లియరెన్సు కు 600 పైచిలుకు రోజుల వ్యవధి పట్టేది, ఇప్పుడు దీనికి 75 రోజులే పడుతోంది" అని ప్రధాన మంత్రి అన్నారు.

పిఎమ్ గతిశక్తి నేశనల్ మాస్టర్ ప్లాన్ అమలు లోకి వచ్చిన ప్పటి నుండి మౌలిక సదుపాయాల కల్పన ప్రాజెక్టుల లో సమన్వయం అధికం అయిందిబీ మరో పక్క అనేక ప్రాజెక్టు లు జోరు అందుకొన్నాయి అని ప్రధాన మంత్రి అన్నారు. పిఎమ్ గతిశక్తి నేశనల్ మాస్టర్ ప్లాన్ అనేది పర్యావరణాన్ని పరిరక్షించడానికి ఒక గొప్ప ఉపకరణం గా కూడా ఉంది అని ఆయన అన్నారు. విపత్తు లు వాటిల్లితే వాటి కి ఎదురొడ్డి నిలచే తరహా మౌలిక సదుపాయాలు నెలకొనాల్సిన అవసరం గురించి కూడా ఆయన నొక్కిచెప్పారు. జలవాయు పరివర్తన కు సంబంధించిన సవాళ్ళ ను ఎదుర్కొంటూనే ఆర్థిక వ్యవస్థ లోని ప్రతి నూతన రంగాన్ని మనం ప్రభావశీలం గా ఉపయోగించుకోవాలి అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. "కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం కలిసికట్టు గా ఒక గ్రీన్ ఇండస్ట్రియల్ ఇకానమి దిశ లో ముందుకు పోవాలి" అని ప్రధాన మంత్రి చెప్పారు.

పర్యావరణ మంత్రిత్వ శాఖ ఒక నియంత్రణదారు సంస్థ గా మాత్రమే కాక ప్రజల ఆర్థిక సశక్తీకరణ కు ఒక గొప్ప మాధ్యమం గా కూడా అని ప్రధాన మంత్రి తన ప్రసంగం చివర లో పేర్కొన్నారు. "గమనించడాని కి, నేర్చుకోవడాని కి, ఆచరణ లో పెట్టడాని కి ఏక్ తా నగర్ లో ఎంతో ఉందన్న సంగతి ని మీరు గ్రహిస్తారు. గుజరాత్ లో కోట్ల కొద్దీ ప్రజల కు అమృతాన్ని అందిస్తున్నటువంటి సర్ దార్ సరోవర్ ఆనకట్ట ఉన్నది ఇక్కడే" అని కూడా ఆయన అన్నారు. "సర్ దార్ సాహెబ్ భారీ విగ్రహం 'ఏకత ప్రతిజ్ఞ' కు కట్టుబడి ఉండాలి అనేటటువంటి ప్రేరణ ను మనకు అందిస్తున్నది" అని ఆయన అన్నారు.

కేవడియా, ఏక్ తా నగర్ లలో ఉన్నటువంటి జ్ఞానార్జన అవకాశాల ను గురించి ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, జీవావరణాన్ని మరియు ఆర్థిక వ్యవస్థ ను ఏకకాలం లో అభివృద్ధి చేయడం, పర్యావరణాన్ని పటిష్ట పరచడం, కొత్త ఉపాధి అవకాశాల ను కల్పించడం, పర్యావరణ ప్రధానమైనటువంటి పర్యటనల ను అధికం చేసే ఒక సాధనం గా జీవవైవిధ్యం, మరి మన ఆదివాసి సోదరీమణులు, మన ఆదివాసి సోదరుల సంపద వృద్ధి తో పాటు వన సంపద లో పెరుగుదల ఏ విధం గా చోటు చేసుకొంటుంది అనేటటువంటి వంటి సమస్యల కు పరిష్కారాల ను ఇక్కడ కనుక్కోవచ్చును అని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమం లో పాలుపంచుకొన్న వారి లో గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ భూపేంద్ర పటేల్, పర్యావరణం, అడవులు, జల వాయు పరివర్తన శాఖ కేంద్ర మంత్రి శ్రీ భూపేంద్ర యాదవ్ ఉన్నారు.

సహకారాత్మక సమాఖ్యవాదం యొక్క భావన ను ముందుకు తీసుకుపోయే క్రమం లో బహుముఖ విధానం ద్వారా ప్లాస్టిక్ కాలుష్యాన్ని తొలగించడం, జలవాయు పరివర్తన కు వ్యతిరేకం గా సమర్థవంతం గా పోరాడడానికి లైఫ్ స్టయిల్ ఫార్ ఇన్ వైరన్ మెంట్ (- 'లైఫ్') పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటూ రాష్ట్ర కార్యాచరణ ప్రణాళికల ను రూపొందించడం వంటి అంశాల ను పరిశీలించి ఉత్తమమైన విధానాల ను రూపొందించడం లో ఈ సమావేశాన్ని కేంద్ర ప్రభుత్వానికి మరియు రాష్ట్ర ప్రభుత్వాల కు మధ్య మరింత సమన్వయాన్ని ఏర్పరచడం కోసం నిర్వహించడం జరుగుతున్నది. సారం కోల్పోయిన భూముల ను తిరిగి వినియోగం లోకి తీసుకురావడం మరియు వన్యజీవుల సంరక్షణ అనే అంశాల పై ప్రత్యేక శ్రద్ధ ను తీసుకొంటూ అటవీప్రాంతాల రక్షక కవచాన్ని పెంచడం పైన కూడా ఈ సమావేశం దృష్టి ని సారించనుంది.

సెప్టెంబర్ 23వ మరియు 24వ తేదీ లలో నిర్వహిస్తున్న ఈ రెండు రోజుల సమావేశం లో ఆరు ఇతివృత్తాలు ఆధారం గా సాగేటటువంటి సదస్సులు ఉంటాయి. వాటి లో ఎల్ఐఎఫ్ఇ (లైఫ్ స్టయిల్ ఫార్ ఇన్ వైరన్ మెంట్)బీ జలవాయు పరివర్తన తో పోరాటం (అప్ డేటింగ్ స్టేట్ ఏక్శన్ ప్లాన్స్ ఆన్ క్లైమేట్ చేంజ్ ఫార్ మిటిగేశన్ ఆఫ్ ఎమిశన్స్ ఎండ్ ఆడాప్టేశన్ టు క్లైమేట్ ఇంపాక్ట్ స్)బీ 'పరివేశ్' (సింగిల్ విండో సిస్టమ్ ఫార్ ఇంటిగ్రేటెడ్ గ్రీన్ క్లియరెన్సెస్) ఫారెస్టరి మేనిజ్ మెంట్బీ కాలుష్యం నివారణ మరియు నియంత్రణబీ వన్యజీవుల నిర్వహణబీ ప్లాస్టిక్స్ మరియు వ్యర్థ పదార్థాల నిర్వహణ లపై ప్రధానం గా దృష్టి ని సారించడం జరుగుతుంది.

## 'వికేంద్రీకరణ' పై 25న విశాఖలో రౌండ్ టేబుల్ సమావేశం

ఉంటామని సీఎం రమేష్ వ్యాఖ్యలపై మంత్రి అమర్నాథ్ స్పందిస్తూ, అమరావతి లో భూములు ఉన్న వారందరూ ఈ యాత్రకు కవచం గానే ఉంటారని, చంద్రబాబు నాయుడు పెద్ద కవచం గా ఉన్నప్పుడు వీళ్లంతా ఎందుకని అమర్నాథ్ ఎద్దేవా చేశారు. 2018లో బీజేపీ రాయలసీమ డిక్లరేషన్ లో కర్నూల్ లో హైకోర్టు ఏర్పాటు చేయాలని పేర్కొనలేదా? అని ఆయన ప్రశ్నించారు. రాజధాని అమరావతి అన్న పుస్తకాన్ని ఆవిష్కరించిన పుడు పవన్ కళ్యాణ్ మాట్లాడిన మాటలను గుర్తు తెచ్చుకోవాలని అమర్నాథ్ సూచించారు. ప్రత్యేక హోదా కోసం రాష్ట్రం నుంచి దూతలుగా సుజనా చౌదరి సీఎం రమేష్ ను పంపించి చీకటి ఒప్పందాలు కుదుర్చుకుని హోదా రాకుండా చేసిన ఘనుడు చంద్రబాబు నాయుడు కాదా? అని ఆయన ప్రశ్నించారు.

అంతకుముందు అవంతి శ్రీనివాస్ మాట్లాడుతూ, మూడు రాజధానులు అంశాన్ని కొన్ని రాజకీయ పార్టీలు రాజకీయ అంశంగా వాడుకుంటున్నారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి అమరావతి కి వ్యతిరేకం అని ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో విద్వేషాలను రెచ్చగొట్టేందుకు రియల్ ఎస్టేట్ వ్యాపారులతో పాదయాత్రలు చేయిస్తున్నారని విమర్శించారు. అభివృద్ధి అంతా ఒకే చోట కేంద్రీకృతం కాకుండా, ఉండేందుకే ఈ మూడు రాజధానులు విధానాన్ని తీసుకువచ్చామని చెప్పారు.

ఈ సమావేశంలో జడ్పీ చైర్ పర్సన్ సుభద్ర ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, నార్త్ నియోజకవర్గ ఇన్చార్జి కే.కే.రాజు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో ద్వైపాక్షిక భద్రతా సమీక్షా సమావేశం

ఒక పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ఇవ్వబడింది.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, హైదరాబాద్, శ్రీ బి. వెంకన్న, శ్రీ బికె మహంతి, సిజిఎం(మెయింటెనెన్స్ & ఐరన్) ఇంచార్జి, వైకె గార్గ్ (జిఎం)-మైన్స్-ఇంఛార్జి, గనులు, వర్క్స్, హెచ్ఆర్, ఎంఎం, పాల్గొన్నారు. వైద్య & ఆర్థిక శాఖ విభాగాల నుంచి అధికారులు కూడా పాల్గొన్నారు

## ప్రతి శుక్రవారం "డ్రై డే"

అమర్చేందుకు ఏర్పాట్లు చేయాలని, మిగిలిన మౌళిక వసతులు పూర్తిచేసి లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్ళలో నివాసం ఉండేలా చర్యలు చేపట్టాలని యుసిడి ప్రాజెక్ట్ డైరెక్టర్ ని ఆదేశించారు.

ఈ పర్యటనలో పి.డి.(యుసిడి) పాపు నాయుడు, జోనల్ కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, కార్యనిర్వాహక ఇంజినీరు ప్రసన్న, ఉప కార్యనిర్వాహక ఇంజినీరు కొండల రావు, ఏసిపి అరుణ వల్లి, ఎఎంఓహెచ్ డాక్టర్ రాజ శేఖర్, ఎపిడి పద్మావతి, ఇతర ప్రజారోగ్యపు అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## హర్యానాలో బుల్డోజర్లతో గ్యాంగ్‌స్టర్ భవనం కూల్చివేత

నిర్మించారు. ఈ ఆస్తి అక్రమమని, అందుకే కూల్చివేస్తున్నామని చెప్పారు. మనేసర్ మున్సిపల్ కార్పొరేషన్ ఈ మేరకు నోటీసు ఇచ్చింది.

గ్యాంగ్‌స్టర్ సుబే గుర్జార్‌పై హత్య, విమోచన క్రయధనం, హత్యాయత్నం సహా 42 క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. గ్యాంగ్‌స్టర్‌పై హర్యానా పోలీసులు ఐదు లక్షల రివార్డు కూడా ప్రకటించారు.చాలా ఏళ్ల పాటు శ్రమించి గ్యాంగ్‌స్టర్‌ను ఎస్టీఎఫ్ అరెస్ట్ చేసింది. గ్యాంగ్‌స్టర్ ప్రస్తుతం భోండ్సీ జైలులో ఉన్నాడు. గురుగ్రామ్, నుహ్, రెవారీ, పల్వాల్, ఢిల్లీలో గ్యాంగ్‌స్టర్ నేరాలకు పాల్పడ్డాడు. అప్పటి ఎస్టీఎఫ్ ఐజీ మానేసర్‌లోని హైవేకి సమీపంలో ఉన్న గ్యాంగ్‌స్టర్ భూమిలో పోలీసు పోస్ట్‌ను తెరిచారు.

## జనవరి నుంచి వైఎస్సార్ పెన్షన్ రూ. 2,750

తరువాత జరిగిన ఎన్నికల్లో చూపించారని సీఎం చెప్పుకొచ్చారు. విమర్శించారు.

బీసీలకు న్యాయం చేసామని భారీ డైలాగులు చెబుతున్నారని, ప్రతీ చోట బీసీలకు అన్యాయమే చేసారని ఆరోపించారు. కుప్పం బీసీల సీటు అని చెప్పుకొచ్చారు. బీసీలకు ఇవ్వకుండా సీటు చంద్రబాబు లాక్కున్నారని వ్యాఖ్యానించారు. కుప్పంను ఒక్క సారి కూడా టీడీపీ బీసీలకు ఇవ్వలేదని, ఇది బాబు మార్క్ సామాజిక న్యాయమని ఎద్దేవా చేసారు. బీసీలను వాడుకొని వదిలేస్తుదెవరో ఆలోచించాలని సీఎం సూచించారు. కుప్పంలో ప్రభుత్వ పథకాల ద్వారా రూ 1149 కోట్లు పంపిణీ చేసినట్లు సీఎం వివరించారు. భరత్ మీ బిడ్డ. ఎమ్మెల్సీగా ఇవన్నీ కుప్పం కోసం నాతో చేయించాడని, గెలిపిస్తే మంత్రిని చేస్తానని సభలో ప్రకటించారు. త్వరలో వంద కోట్ల నిధుల మంజూరుకు హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు మహిళలకు ఈ పథకం ద్వారా రూ 56,250 కోట్లు ఇప్పటి వరకు మహిళలకు అందించామని సీఎం వివరించారు. డీబీటీ ద్వారా అక్కా చెల్లమ్మలకు ఈ మూడేళ్లలో లక్షా పదహారు వేల కోట్లకు పైగా వారి ఖాతాల్లో జమ చేశామని చెప్పారు.

కుప్పం కు వరాలు.. భరత్ కు హామీ అన్ని రకాల సంక్షేమ పథకాల ద్వారా అన్ని కుటుంబాలకు నేరుగా డబ్బు లక్షా 71వేల 244 కోట్లు అందించామని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఎక్కడా అవినీతి లేకుండా, అర్హతే ప్రామాణికంగా అందిచామని చెప్పుకొచ్చారు. ప్రత్యక్ష నగదు బదిలీ కాకుండా, ఇళ్ల పట్టాలు-ఇళ్ల నిర్మాణం.. ఇతర పథకాల ద్వారా 39 నెలల కాలంలో లక్షా 41 వేల కోట్లు అందించినట్లుగా చెప్పారు. రెండు రకాలుగా అందించిన సాయం చూసుకుంటే..మొత్తంగా ఈ 39 నెలల కాలంలో 3 లక్షల 12 వేల కోట్ల రూపాయాలు అందిచామని సీఎం వివరించారు. అమూల్ ఎంట్రీతో పాల సేకరణ ధర హెరిటేజ్ కూడా పెంచక తప్పని పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ఇక్కడ ఎమ్మెల్యే హైదరాబాద్ కు లోకల్.. కుప్పానికి నాన్ లోకల్ అంటూ సీఎం జగన్ విమర్శించారు. నాడు - నేటి పాలనకు తేడా గమనించాలని..ఇది మీ ప్రభుత్వమంటూ సీఎం జగన్ చెప్పుకొచ్చారు.

# “వై.యస్.ఆర్ చేయూత” లబ్ధి సాయం విడుదల



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వై.యస్.ఆర్ చేయూత పథకం ద్వారా 2022 సంవత్సరానికి గాను రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారులకు వరుసగా మూడవ విడత నగదు పంపిణీ చేసే కార్యక్రమాన్ని శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్తూరు జిల్లా కుప్పం నుండి ప్రారంభించారు. 45 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు గల బీసీ,ఎస్సీ ,ఎస్టీ మరియు మైనారిటీ వర్గాలకు చెందిన మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కొక్కరికీ రూ.18,750 చొప్పున మొత్తం 26 లక్షల మంది లబ్ధిదారులకు గాను

రూ. 4949 కోట్లు నగదు నేరుగా లబ్ధిదారుల ఖాతాలలో మీట నొక్కి జమ చేశారు.

ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మట్లాడుతూ నాలుగేళ్లలో రూ.75వేల చొప్పున సాయం చేసే గొప్ప కార్యక్రమం అని, ప్రతి కుటుంబానికి మహిళలే రథసారధులని అన్నారు. వైఎస్ఆర్ చేయూత ద్వారా మూడేళ్లలో మొత్తం రూ. 14,111 వేల కోట్ల ఆర్థిక సాయంతో పాటు జీవనోపాధికి తోడ్పాటు అందిస్తున్నామని సీఎం జగన్మోహన రెడ్డి అన్నారు.

విశాఖపట్నం జిల్లాకు సంబంధించి వైఎస్ఆర్ చేయూత పథకం కింద అర్బన్ పరిధిలో 71668 మందికి గాను రూ.134 కోట్లు, రూరల్ పరిధిలో 14766 మందికి గాను రూ. 28 కోట్లు మొత్తం రూ. 162 కోట్లు మహిళలకు లబ్ధి చేకూరింది. కాగా వై.యస్.ఆర్ చేయూత లబ్ధి విడుదల కార్యక్రమాన్ని రాష్ట్ర



స్థాయిలో ముఖ్యమంత్రి ప్రారంభించగా, జిల్లా స్థాయిలో కలెక్టరేట్ వి.సి హాలులో జిల్లా జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించిన అనంతరం విశాఖపట్నం జిల్లాలో లబ్దిదారులకు మంజూరైన రూ. 162,06,37,500 మొత్తాన్ని మెగా చెక్కు రూపంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ ప్రజా ప్రతినిధులుతో కలిసి లబ్దిదారులకు అందజేసారు. స్త్రీనిధి ద్వారా 8 మంది మహిళలకు మంజూరైన రూ. 4 లక్షల మెగా చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. డిఆర్డిఏ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ప్రజా ప్రతినిధులు సందర్శించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నుండి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి,ఎమ్మెల్యేలు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, తిప్పల నాగిరెడ్డి, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, విఎంఆర్డిఏ చైర్ పర్సన్ అక్కరమాని విజయనిర్మల, జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు, డీసీఎంఎస్ ఛైర్పర్సన్ పల్లా చినతల్లి, డిఆర్డిఏ పి.డి శోభారాణి, ఇతర అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

# నగరంలో మౌలిక వసతులు కల్పనే ధ్యేయం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలో ఉన్న ప్రతి వార్డులో సంక్షేమంతో పాటు మౌలిక వసతుల కల్పనే ప్రధాన ధ్యేయంగా భావిస్తున్నట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె మాజీ శాసనసభ్యులు మళ్ల విజయప్రసాద్, పశ్చిమ నియోజకవర్గ సమన్వయ కర్త ఆడారి ఆనంద్ బాబు, కార్పొరేటర్లు గులివెందుల లావణ్య, జి. నాగేశ్వరరావుతో కలిసి 5వ జోన్, 58, 40 వార్డులలో రూ.160.80 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ 58, 40 వార్డులలోనీ గుల్లలపాలెం, రామనగర్, మొలగాడ, గొందేశివానిపాలెం, ఎదురువారిపాలెం, కుంచుమాంబ కాలనీ, వార్డు 41లో ఏకెసి కాలనీ తదితర ప్రాంతాలలో సిసి రోడ్లు, తారు రోడ్లు, సామాజిక భవనం, వరద నీటి కాలువలు తదితర పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి విశాఖపట్నాన్ని పరిపాలనా రాజధాని చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశారని ఇటువంటి నగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు ఆయన సారథ్యంలో ప్రజా ప్రతినిధులతో కలిసి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలిపారు. 5వ జోన్ లోని ప్రతి వార్డును ప్రత్యేకంగా ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతుల కొరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, అవి వివిధ దశల్లో ఉన్నాయని రానున్న రోజుల్లో ఈ వార్డు ని మరింత అభివృద్ధి పరిచేందుకు ప్రజాప్రతినిధులతో కలిసి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అర్.జి.వి. కృష్ణ, కార్యనిర్వాహక ఇంజనీరు, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు, అసిస్టెంట్ ఇంజనీర్, సచివాలయ కార్యదర్శులు, వైయస్ఆర్ సీపీ నాయకులు గులివెందుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పై గిరిజనులు కు అవగాహన కల్పిస్తున్న ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంభించడం వల్ల గిరిజన రైతులకు సాగులో పెట్టుబడులు తగ్గి ఆదాయం పెరిగినట్టు రైతుసాధికార సంస్థ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ వైస్ చెర్మన్, ఎక్స్ - ఆఫీసియో చీప్ సెక్రటరీ (ప్రకృతి వ్యవసాయం) విజయ్ కుమార్, కె.ఎఫ్. డబ్ల్యూ (జర్మన్) బ్యాంకు ప్రతినిధులకు వివరించారు. జిల్లాలోని హుకుంపేట మండలం, వోల్డా పంచాయితీ, జాంకర్ పుట్టు గ్రామంలో శుక్రవారం స్థానిక గిరిజన రైతులు సాగులో ఆచరిస్తున్న ప్రకృతి వ్యవసాయ విధానాలపై స్థానిక రైతు భరోసా కేంద్రంలో కె.ఎఫ్.డబ్ల్యూ జర్మనీ డెవలప్మెంట్ బ్యాంకు ప్రతినిధులు హైరీష్ హార్డర్, శరవన్ తో కలిసి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ ఏడాది పాటు వివిధ పంటలు సాగు చేస్తే రైతుకు ఆదాయం పెరగడంతో పాటు భూమి మరింత సారవంతమయ్యేందుకు దోహదపడుతుందన్నారు. అనంతరం జర్మన్ ప్రతినిధి బృందం నేరుగా పొలం వద్దకు వెళ్లి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా స్థానికంగా ఆచరిస్తున్న విధానాలను రైతులను అడిగి తెలుసుకున్నారు... మీ భూముల్లో ఇప్పటి నుంచి ప్రకృతి వ్యవసాయ విధానాలను అమలు చేస్తున్నారు? వంటి ప్రశ్నలను అడిగారు. అదేవిధంగా వ్యవసాయం చేసేందుకు ఏ విధమైన యంత్రాలు అవసమవుతాయని అడిగారు. కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ రాష్ట్ర ప్రతినిధి శ్రీకాంత్, జిల్లా మేనేజర్ మోహనరావు, అడిషనల్ మేనేజర్ భాస్కరరావు, రాష్ట్ర రిసోర్స్ పర్సన్ దేవుళ్ళు, రైతులు పాల్గొన్నారు.

# నగర వాసులకు ఇబ్బంది లేకుండా వీధి దీపాలు వెలిగించండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరవాసులకు ఇబ్బంది లేకుండా వీధి దీపాలు వెలిగించాలని జివిఎంసి కమిషనర్ పి. రాజా బాబు ఇంజినీరింగ్ విభాగపు అధికారులను ఆదేశించారు. శుక్రవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని ఆయన ఛాంబర్లో వీధి దీపాల నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఒక లక్ష పద్దెనిమిది వేల వీధి దీపాలు వున్నాయని, వాటి నిర్వహణ ఈఈఎస్ఎల్ కి గత 7 సంవత్సరముల క్రితం గుత్తకు ఇవ్వడం జరిగిందని, వారి కాల పరిమితి మార్చి-2022తో పూర్తి అయిందని, మరల 7 సంవత్సరాలు గుత్తకు ఇవ్వడం కొరకు ప్రభుత్వానికి నివేదించడం జరిగిందని, దీనిపై ప్రభుత్వ ఉత్తర్వులు రావలసి ఉన్నవని, అంతవరకూ ఇటీవల జరిగిన డిడిఆర్సి సమావేశంలో జివిఎంసి నిదులనుండి నగరంలో పాడిన వీధి దీపాలు, మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసారని, దాని కనుగుణంగా జివిఎంసి పరిధిలో వున్న అన్ని వీధి దీపపాలను వెలిగించుటకు విధులు మంజూరు చేయడం తో పాటూ, ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. కావున రాత్రి పూట ప్రజలు ఇబ్బంది పడకుండా వెంటనే ఈ 3 నెలల కాలంలో మరమ్మత్తులైన అన్ని వీధి దీపాలకు మరమ్మత్తులు చేపట్టి వెలిగించాలని కమిషనర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజినీరు రవికృష్ణ రాజు, పర్యవేక్షక ఇంజనీరు శ్యాంసన్ రాజు, కార్యనిర్వాహక ఇంజనీరు శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 25 న రవీంద్ర నగర్‌లో ఉచిత వైద్య శిబిరం

**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 10వ వార్డు లో గల రవీంద్రనగర్ చివరి బస్ స్టాప్ వద్ద ఉన్న సేవా స్ఫూర్తి అసోసియేషన్ కార్యాలయం వద్ద సేవా స్ఫూర్తి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఈ నెల తేదీ 25 ఆదివారం ఉదయం 9 గంటల నుంచి నిర్వహిస్తున్నామని తెలిపారు. అంకాలజి, కార్డియాలజీ ,జనరల్ మెడిసిన్ డాక్టర్లు చే బిపి, షుగర్ ఇ.సి.జి , క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేయించుకోవచ్చని సేవా స్ఫూర్తిని ప్రతినిధులు తెలిపారు. ఫోన్ 9703456727 ను సంప్రదించవలసిందిగా కోరారు.









VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999.